**నమస్తే తెలంగాణ**

# అంగన్‌వాడీ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ జారీ

హనుమకొండ, సెప్టెంబర్ 20 : జిల్లాలోని మూడు ఐసీడీఎస్ ప్రాజెక్టుల పరిధిలో ఖాళీగా ఉన్న 55 అంగన్వాడీ టీచర్ పోస్టుల భర్తీకి ఆదివారం జిల్లా సంక్షేమాధికారి ఎం విశ్వజ నోటిపికేషన్ జారీ చేశారు. అర్హులైన మహిళా అభ్యర్థుల నుంచి ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. భీమదేవరపల్లి ప్రాజెక్టులో 23, హనుమకొండలో 19, పరకాలలో 13 పోస్టులు ఖాళీగా ఉన్నట్లు పేర్కొన్నారు. దరఖాస్తుల ప్రక్రియ ఈ నెల 22న ప్రారంభమై అక్టోబర్ 6తో ముగుస్తుందని తెలిపారు. అభ్యర్థులు ఇంటర్మీడియట్ ఉత్తీర్ణులై, 2026 జూలై 1 నాటికి 18 నుంచి 35 ఏళ్ల మధ్య వయస్సు ఉండాలని పేర్కొన్నారు. అభ్యర్థి సంబంధిత అంగన్‌వాడీ కేంద్రం

### జిల్లాలో 55 టీచర్ పోస్టులు

ఉన్న ప్రాంతానికి చెంది ఉండాలని, పట్టణ ప్రాంతాల్లో సంబంధిత వార్డు/డివిజన్, గ్రామీణ ప్రాంతాల్లో సంబంధిత పంచాయతీ నివాసితులకే అర్హత ఉంటుందని తెలిపారు. ఇంటర్ మార్కులకు 70, జిల్లా ఎంపిక కమిటీ ఇంటర్వ్యూకు 10 మార్కులు కేటాయించినట్లు పేర్కొన్నారు. అలాగే, ప్రత్యేక కేటగిరీల్లో వితంతువులకు 5, అనాథలకు 10, దివ్యాంగులకు 5 మార్కులు ఉంటాయని తెలిపారు. దరఖాస్తులను http://wdcw.tg.nic.in వెబ్ సైట్ ద్వారా మాత్రమే సమర్పించాలని సూచించారు.

21/09/2026 | Hanumakonda | Page : 2
Source : https://epaper.ntnews.com/

**సాక్షి**

# అంగన్‌వాడీ పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

- 55 అంగన్‌వాడీ టీచర్ల ఖాళీల భర్తీకి నోటిఫికేషన్ విడుదల

**కాజీపేట అర్బన్:** హనుమకొండ జిల్లాలోని మూడు ప్రాజెక్ట్‌ల్లో కొనసాగుతున్న అంగన్‌వాడీ కేంద్రాల్లో 55 టీచర్ల పోస్టుల భర్తీకి ప్రభుత్వం దరఖాస్తులు ఆహ్వానిస్తోంది. ఈనెల 22నుంచి వచ్చే నెల 6వ తేదీలోపు ఆన్‌లైన్‌లో wdcw.tg.nic.in దరఖాస్తు చేసుకోవాలి. పుట్టిన తేదీ సర్టిఫికెట్, కుల ధ్రువీకరణ పత్రం, విద్యార్హతలు, నివాసం పత్రం అవసరం. వికలాంగులు సదరం సర్టిఫికెట్, వితంతువులు భర్త డెత్ సర్టిఫికెట్, అలాగే అనాథలు అనాథ సర్టిఫికెట్ జతపర్చాలి.

**అర్హతలు ఇలా..**

అంగన్‌వాడీ టీచర్ పోస్టుకు 12వ తరగతి ఉత్తీర్ణులై ఉండాలి. 01.07.2026 నాటికి 18 నుంచి 35 ఏళ్ల వయస్సు మధ్య ఉండాలి. స్థానికతకు మొదటి ప్రాధాన్యం ఉంటుంది.

**ఎంపిక ఇలా..**

ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ కింద ఆయా వర్గానికి కేటాయించిన పోస్టుకు అదే గ్రామానికి చెందిన స్థానికులకే ప్రాధాన్యం. దివ్యాంగులు, వినికిడి పరికరాలతో వినగలిగిన వారు, ఇతరుల సాయం లేకుండా విధులు నిర్వహించే అంధులు, కాళ్లు, చేతుల సంబంధిత అంగవైకల్యం ఉన్నా కూడా ప్రీస్కూల్ బోధనకు ఆటంకం కాకుండా ఉంటే అర్హులు.




**అంగన్‌వాడీ టీచర్ల పోస్టుల ఖాళీలు**
భీమదేవరపల్లి –23
హనుమకొండ –19
పరకాల –13

**పరీక్ష విధానం..**

అంగన్‌వాడీ టీచర్ పోస్టుల భర్తీకి 100 మార్కుల పరీక్ష ఉంటుంది. ఇందులో ఇంటర్ మార్కుల మెరిట్ ఆధారంగా 70 మార్కులు, వితంతువులకు 5 మార్కులు, అనాథలకు 10, దివ్యాంగులకు 5 మార్కులు అదనం. జిల్లా ఎంపిక కమిటీ నిర్వహించే ఇంటర్వ్యూకు 10 మార్కులు ఉంటాయి.

21/09/2026 | Parkal | Page : 9
Source : https://epaper.sakshi.com/